# నవభూమి
## నల్లగొండ
అనుబంధం

04 ఏప్రిల్,2025 శుక్రవారం పేజిలు:3

www.epaper.navabhoomi.in


## మిర్యాలగూడ నియోజకవర్గంలో యంగ్ ఇండియా
# రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు





**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 3:-** మిర్యాలగూడ నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసినందుకు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామం, వేములపల్లి మండలం రావుల పెంట గ్రామాలలో లబ్ధి దారులకు బియ్యం పంపిణీని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ నిరుపేదల కడుపు నింపేందుకు ఇచ్చే రేషన్ బియ్యం పథకం దొడ్డు రకం బియ్యం ఇవ్వడం ద్వారా వాటిని తినడానికి అనుగుణంగా లేక ఆ బియ్యం దొడ్డి దారిలో కొందరు దందాలు చేస్తూ ప్రజలకు అందకుండా ప్రభుత్వ ధనాన్ని వృథా చేస్తున్నారు అనే ఉద్దేశంతో ప్రతి సామాన్యులు తినగలిగే విధంగా దేశం లోనే మొట్ట మొదటి సారి సన్నబియ్యం పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. ప్రజా ప్రభుత్వంలో నిర్వహిస్తున్న ప్రతీ సంక్షేమ కార్యక్రమం పేద, మధ్య తరగతి కుటుంబాలకు అండగా ఉండే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన కొనసాగుతుందని అన్నారు. సన్నబియ్యం పంపిణీ లాంటి సరికొత్త అధ్యయానికి శ్రీకారం చుట్టిన పౌర సరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మిర్యాలగూడ నియోజకవర్గంలో దాదాపు రూ.450 కోట్లతో నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రారంభించారు పనులు కూడ వేగవంతంగా కొనసాగుతున్నాయనీ వారికి మిర్యాలగూడ నియోజకవర్గ రైతుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యాద్గార్ పల్లి గ్రామంలో జరిగిన సన్న బియ్యం పంపిణీలో ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన ప్రతీ ఒక్క నిరుపేద కుటుంబ సభ్యులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్. హరిబాబు, కాంగ్రెస్ నాయకులు, డీలర్స్, బ్రదర్స్ పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం ధ్యేయంగా
# పని చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం





## గ్రూప్ ఒన్‌లో ఆరో ర్యాంకు సాధించిన హర్షవర్ధన్‌ను
# సన్మానించిన మాజీ ఎమ్మెల్యే



**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 3:-** టీజీపిఎస్సి గ్రూప్-1 ఫలితాలలో భాగంగా ఇటీవల టిజిపిఎస్సి విడుదల చేసిన జనరల్ ర్యాంకింగ్ లిస్టులో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం చైతన్యనగర్ కు చెందిన పునాటి తిరుపతి రావు, రాజ్యలక్ష్మిల కుమారుడైన పునాటి హర్షవర్ధన్ 6వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి నల్లమోతు భాస్కర్ రావు వారి ఇంటికి వెళ్ళి హర్షవర్ధన్ కు అభినందనలు తెలిపి శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దుర్గంపూడి నారాయణరెడ్డి, ధనావత్ బాలాజీ నాయక్, పద్మశెట్టి కోటేశ్వర రావు, ఒకటో వార్డు బిఆర్ఎస్ ఇంచార్జ్ పునాటి లక్ష్మీనారాయణ, కొత్త మర్రెడ్డి, కుర్ర పకీర నాయక్ ఉన్నారు..

## అక్రమ అరెస్టులను
# ఖండించండి



## శ్రీ అరవింద ధ్యాన మందిర కార్యక్రమానికి సుస్వాగతం








**గరిడేపల్లి నవభూమి.** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో శ్రీ మాత ధ్యాన మందిర 53వ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా గరిడేపల్లి మండల పరిసర ప్రాంతాల ప్రజలకు సుస్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో భాగంగా భక్తిశ్రద్ధలతో పాటు వివిధ కార్యక్రమాలు ముఖ్యంగా కబడ్డీ పోటీలు కోలాటాలు భజనలు మరియు వివిధ రకాల సంస్కృతి కార్యక్రమాలు జరుగుతాయి ధ్యాన మందిరం ఉత్సవ కమిటీ శాశ్వత చైర్మన్ కీర్తిశేషులు గంట గోపాల్ రెడ్డి ఆశయాలు ముందుకు తీసుకు పోవడం తమ లక్ష్యంగా కమిటీ సభ్యులు పేర్కొన్నారు వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా సుందరి నాగేశ్వరరావు అనంతు సతీష్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహించబడ్డాయి కార్యక్రమాలు:-ది 1- 4-2025 ది -4-4-2025 వరకు కార్యక్రమాలు నిర్వహిస్తారు రాత్రి 8 గంటలకు నుండి సాంస్కృతి కార్యక్రమాల బహుమతులు బహుకరిస్తారు ఈ జాతరను విజయవంతం చేయాలని సుందర నాగేశ్వరరావు అనంత సతీష్ కోరారు

## శ్రీరామ నవమి ఉత్సవాల కరపత్రిక ఆవిష్కరణ

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 03** పురపాలక కేంద్రంలో గురువారం స్థానిక భక్తాంజనేయ స్వామి దేవాలయం ద్వాదశ వార్షిక శ్రీరామనవమి కళ్యాణోత్సవాల సందర్భంగా కరపత్రిక ఆవిష్కరణ కార్యక్రమాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కడివేర వెంకటేష్ మాట్లాడుతూ ఆదివారం ఆరవ తేదీన ఉదయం పుణ్యా వాచనం, ధ్వజారోహణం, హనుమాన్అభిషేకం, గణపతి పూజ, సాయిబాబా పూజ, నారాయణ హెూమం సాయంత్రం వేళ సీతారామము చంద్రస్వామి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు సందర్భంగా భక్తుల సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉపాధ్యక్షుడు భోగ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సీత కృష్ణ, సహాయ కార్యదర్శి దోర్నాల శ్రీనాథ్, కోశాధికారి దోర్నాల కరుణాకర్, ధర్మకర్తలు ముదిగొండ యాదగిరి, మిరియాల వెంకటేష్, రవ్వ లక్ష్మణ్, కేమ విష్ణుమూర్తి, వేముల ఆనంద్, ఎర్రవ విగ్నేష్, వలందాస్ శోభ, సకినాల జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులను ఖండించండి

◆ **ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కమల్ల నవీన్**




**గరిడేపల్లి నవభూమి** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై లాటి చార్జీని, క్యాంపస్ భూములను లాక్కోడాన్ని ఖండిస్తూ, విద్యార్థులకు మద్దతుగా తెలిపిన ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్ ను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యమని అన్నారు నవీన్ మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో 6 గ్యారంటీలను అమలు చేస్తానని వాగ్దానం చేసి ఏడో గ్యారంటీగా తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని నిలబెడతానని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ప్రజాస్వామ్యాన్ని మంటలో కాలుస్తుందని అన్నారు దీనిలో భాగంగానే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విలువైన భూములను రేవంత్ ప్రభుత్వం బలవంతంగా గుంజుకుంటుంది ఇది ముమ్మాటికి అప్రజాస్మికమైన చర్య, విశ్వవిద్యాలయాల అభివృద్ధి కోసం విద్యార్థులకు సరైన వసతులు పరిశోధన కేంద్రాల కోసం వినియోగించుకోవాల్సిన 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూములను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల పేరుతో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెబుతూ యూనివర్సిటీ భూములను బడా కార్పొరేట్ శక్తులకు ధారాధత్వం చేయటం కోసం పూనుకుంది, దీని మూలంగా భవిష్యత్తులో క్యాంపస్ లో చదివే విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందని గత కొంతకాలంగా విద్యార్థులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు, అయినప్పటికీ ప్రభుత్వం నియంతత్వ ధోరణితో పోలీసుల సహకారంతో యూనివర్సిటీలోకి అక్రమంగా చొరబడి జెసిబి లను తీసుకొచ్చి క్యాంపస్ కి సంబంధంలేని పనులను ప్రారంభిస్తున్నారు ఇదెక్కడి ప్రజాస్వామ్యమని అడిగిన విద్యార్థులను లాఠీ చార్జి చేసి విద్యార్థులను శతక బాధారని అన్నారు ఇదెక్కడి అన్యాయం అని అడిగిన వాళ్లను అరెస్టులు చేస్తున్నారు ఖండించాలని ప్రజలను ప్రజాస్వామిక వాదులను కోరుతున్నాం

## ప్రజా సంక్షేమం ధ్యేయంగా

# పని చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం

◆ **లబ్ధిదారులకు సన్న బియ్యం అందిస్తున్న ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి**

◆ **భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**









**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 03** పురపాలక కేంద్రంలోని వినోబా మందిర్ వద్ద రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. లబ్ధిదారులందరికీ సన్నబియాన్ని అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడమే కాంతి యొక్క వాటిని అమలు చేస్తూ ప్రజాపాలన సాగిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఈ పథకం ద్వారా మున్సిపల్ పరిధిలో 13 వేల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని ఆయన తెలిపారు. 6 గ్యారంటీలో ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటికే ఉచిత బస్సులు తోపాటు ఉచిత విద్యుత్ రైతు రుణమాఫీ రైతు భరోసా పథకాలను అమలు తోపాటు ఉచిత విద్యుత్ రైతు రుణమాఫీ రైతు భరోసా పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళ్తుందని ఆయన తెలిపారు. యువత ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ వికాసం పథకాలలో లబ్ధి చేకూరడం ఉందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం కష్టాన్ని పూర్తిగా అప్పులమయం సంక్షేభంలో మార్చిన ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తూ అభివృద్ధి పథంలో ప్రభుత్వాన్ని ముందుకు తీసుకు పోతుంది సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పోచంపల్లికి చెందిన 42 మంది బాధిత లబ్ధిదారులకు 16 లక్షల రూపాయలు విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన అందించారు. అనంతరం మినీ ట్యాంక్ బండ్ సంబంధించి నేను అధికారులతో చెరువు కట్ట ప్రాంతాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం ఓ హరికృష్ణ, జిల్లా సివిల్ సప్లై అధికారి వనజాత, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, డి, టీ టీ స్ బలమని, ఇంచార్జ్ ఎమ్మార్వో నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పట్టణ, మండల శాఖ అధ్యక్షులు భరత లవ కుమార్, పాక మల్లేష్ యాదవ్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, కిసాన్ సెల్అధ్యక్షుడు మరి నరసింహారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామా మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి, ఫకీరు నర్సిరెడ్డి, గోరంటి శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రేణిగుంట లాలయ్య,మద్దిఅంజిరెడ్డి, కుక్క దానయ్య , పట్టణ ప్రధాన కార్యదర్శి గునీ గంటి వెంకటేష్, యువజన కాంగ్రెస్ గ్యార సందీప్, రుద్ర చంద్రప్రకాష్,కుక్క బాల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 03** పోచంపల్లి పురపాలక కేంద్రంలోని తక్షశిల హైస్కూల్ 1995-2004 (1 నుండి 9వ తరగతి వరకు) బ్యాచ్ పూర్వ విద్యార్థులు గురువారము పురపాలక కేంద్రంలోని కర్నాటి కళ్యాణ వేదిక లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి రోజులను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు బాలరాజ్ ,సంగమేశ్వర్ ,దానయ్య లను శాలువా మొమెంటాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రవీందర్ రెడ్డి ,వెంకటేష్ ,మహేందర్ రెడ్డి ,కరుణాకర్ రెడ్డి, భాగ్యలక్ష్మి ,ఆశ్రిత ,స్వర్ణ ,శ్రీలత మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం పాటు పడే ఇది రైతు ప్రభుత్వం

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 3:-** రైతుల సంక్షేమం కోసం పాటు రాష్ట్రంలో రైతు ప్రభుత్వమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో గురువారం 1, 2, 3 సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా నూతనంగా ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. అలాగే రైతులకు గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ కూడా అందజేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వమన్నారు. దేశంలోనే మొట్ట మొదటి సారి 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసి చూపించిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డీ.స్కై ల్యాబ్ నాయక్, పొదిల శ్రీనివాస్, కె.బసవయ్య గౌడ్, ఎస్కే జిందా, తహసీల్దార్ ఎన్. హరిబాబు, మార్కెట్ కమిటీ కార్యదర్శి వెంకటకృష్ణ, ఎంఏవో డి.సైదానాయక్, పిఎసిఎస్ అధ్యక్షులు బంటు శ్రీనివాస్, సంజీవరెడ్డి, జానకిరెడ్డి, రామక్రిష్ణ, సిఇఓ లచయ్య, సిపిఎం రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు వి.వెంకటేశ్వర్లు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.





# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన సాహితీ స్కూల్ కరస్పాండెంట్ తీగల ఉపేందర్ రావు



**పెన్‌పహాడ్ ప్రతినిధి ఏప్రిల్ 3( నవభూమి)** ఇటీవల అనారోగ్యంతో మరణించిన స్వాతంత్ర సమరయోధురాలు ముత్తినేని అనసూర్యమ్మ . ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎడవల్లి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులను ఆదుకుంటామని సాహితి స్కూల్ కరస్పాండెంట్ తీగల ఉపేందర్ రావ్ . పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు యగ్గడి శ్రీనివాస్. సీనియర్ జర్నలిస్ట్ ధనియాకుల వెంకటేశ్వర్లు. తెలిపారు.పెన్ పహాడ్ మండలం పొట్లపహాడ్. నాగులపాటి అన్నారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎడవెల్లి లక్ష్మారెడ్డి. స్వాతంత్ర సమరయోధురాలు ముత్తినేని అనసూర్యమ్మ. కుటుంబ సభ్యులను గురువారం వారు పరామర్శించి. మృతుల చిత్రపటాల వద్ద వారు సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం తెలిపిన వారిలో.. ప్రభుత్వ ఉపాధ్యాయులు. ఎడవెల్లి ప్రభాకర్ రెడ్డి. బంగారం విజయకుమార్. వివిధ పార్టీల నాయకులు. యగ్గడి మురళి .యగ్గడి మధు వర్మ. జిల్లేపల్లి నాగయ్య. మృతుల కుటుంబ సభ్యులు. మాజీ మార్కెట్ డైరెక్టర్. ముత్తినేని శ్రీనివాస్. బిఆర్ఎస్ జిల్లా నాయకుడు ముత్తినేని మట్టయ్య. ఎడవల్లి సుశీలమ్మ. ఎడవెల్లి మాధవి లత. ఎడవెల్లి సాహితి సిరి. బూర సృజన్. రుద్రాన్స్. ముత్తినేని పద్మ.ఆనంద్.సుజాత పాల్గొన్నారు.

# అరుదైన శస్త్ర చికిత్స



**గరిడేపల్లి నవభూమి** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం తాళ్ల మల్కాపురం గ్రామానికి చెందిన ఓ మహిళ గత కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతూ హుజూర్ నగర్ పట్టణంలోని సాయిబాబా థియేటర్ ఎదురుగా ఉన్న విష్ణు జనరల్ ల్యాప్రోస్కోపిక్ హాస్పటల్ కు బుధవారం చికిత్స నిమితం చేరింది. ఆమెకు డాక్టర్ అనంతు విష్ణువర్ధన్ గౌడ్ గురువారం వైద్య పరీక్షలు నిర్వహించి.. స్కానింగ్ చేయగా అండాశయం వద్ద 7 కిలోల కణితి ఉన్నట్లుగా గుర్తించారు. ఈ క్రమంలో సదరు మహళకు హస్పటల్ లో అరుదైన శస్త్ర చికిత్స చేసి అండాశయం వద్ద ఉన్న 7 కిలోల కణితిని తొలగించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య స్థితి బాగానే ఉన్నట్లుగా డాక్టర్ అనంతు విష్ణువర్ధన్ గౌడ్ తెలిపారు.

# డాక్టర్ మూసా ఆలీ ఖాన్ మిర్యాలగూడకు అరుదైన గౌరవం




**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 3:-** ఉభయ రాష్ట్రాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన మిర్యాలగూడ కు చెందిన నటుడు నిర్మాత సామాజిక వేత్త డాక్టర్ మూసా ఆలీ ఖాన్ ను సినీ నటులు జెమిని సురేష్, దిల్ రమేష్, జూనియర్ చంద్రబాబునాయుడు, జూనియర్ పవన్ కళ్యాణ్, దర్శకులు బాబ్జీ, మోడల్ సృజన, గుండమ్మ కథ సీరియల్ మోక్ష, జబర్దస్త్ నటులు, సినీ తారలు వంశీ ఛానల్ అధినేత డాక్టర్ వంశీ కృష్ణ, శ్రీ విఘ్నేశ్వర సొసైటీ శ్రీ ధర్ నాని, యాంకర్ మోడల్ నేహా, మౌనిక అభిమానులు ఘనంగా సత్కరించారు.డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ మిర్యాలగూడ నుంచి డాక్టర్ మూసా ఆలీ ఖాన్ చేస్తున్న సేవలు నూతన కళాకారుల గుర్తింపు కోసం ఆయన పడే తపన మాటల్లో చెప్పలేమని ఎల్లప్పుడూ ఉత్సాహంతో ప్రతి కార్యక్రమంలో ముందుండి సహాయ సహకారాలు అందజేస్తారని కొనియాడారు.డాక్టర్ మూసా ఆలీ ఖాన్ మాట్లాడుతూ అవార్డులు, సత్కారాలు కళాకారుల ప్రేమాభిమానాలు ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ప్రత్యక్షంగా పరోక్షంగా అభినందిస్తున్నప్రతిఒక్కరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# గ్రూపు ఒన్‌లో ఆరో ర్యాంకు సాధించిన మిర్యాలగూడ వాసి హర్షవర్ధన్

## సివిల్స్ ఆరేళ్ల కష్టం.. గ్రూపు ఒన్‌లో లభ్యం



**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 3:-** ఇటీవల టీజీపిఎస్సీ ప్రకటించిన గ్రూపు - 1ఫలితాల్లో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం చైతన్య నగర్ వాసి పునాటి హర్షవర్ధన్ ఆరో ర్యాంకు సాధించి అగ్రస్థానంలో నిలిచారు. పూనాటి తిరుపతిరావు, రాజ్యలక్ష్మిల కుమారుడైన హర్షవర్ధన్ అలిసిపోకుండా, పట్టు వీడకుండా సివిల్స్ కోసం ఆరేళ్లు కృషి చేసి చివరికి గ్రూపు -1 అధికార హోదా దక్కించుకున్నారు. ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ రికార్డు స్థాయిలో మార్కులు సాధించి అగ్రస్థానంలో ఉన్న ఆయన హైదరాబాద్ బిట్స్ పిలానిలో ఇంజనీరింగ్ పూర్తి చేసి అమెజాన్ లో 27లక్షల రూపాయల వేతనంతో పని చేస్తూ రాజీనామా చేసి సివిల్స్ పై మక్కువతో డిల్లీలో కోచింగ్ తీసుకుని ఆరు పర్యాయాలు సివిల్స్ పరీక్షలకు ప్రయత్నించారు. ఆ అనుభవంతో గ్రూపు 1కు యత్నించి సఫలికృతమయ్యారు. రాష్ట్రంలో ఆరో ర్యాంకు, జోన్ -2లో నాలుగో ర్యాంకు సాధించారు. ఐఎఎస్ సాధించలేకపోయిన తల్లిదండ్రులు ధైర్యం ఇవ్వడంతో గత ఏడాది నుండి గ్రూపు ఒన్ కు సిద్ధమై సాధించానన్న తృప్తి, ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పాన్ని ఈ విధంగా పూర్తి చేసే అవకాశం కలిగిందని, ఈ విజయాన్ని అమ్మమ్మ, తాతయ్య జంపాలా నర్సోమాంబ, కొండయ్యలకు అంకితం చేస్తున్నట్టు హర్షవర్ధన్ పేర్కొన్నారు.

# నిబంధనలు పాటించని ఆస్పత్రులు, మెడికల్ షాపులపై చర్యలు తీసుకోవాలి

**మునుగోడు, నవభూమి** : నల్లగొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆస్పత్రులు, మెడికల్ షాపులపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన స్థానిక మండల వైద్యాధికారి మాధురికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ.. మండలంలో ఆర్ఎంపీ వైద్యులు వాళ్ల పరిధి మించి రోగులకు ఎంబీబీఎస్ డాక్టర్స్ మాదిరి చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. పలు సందర్భాల్లో ఈ చికిత్సలు వికటించి రోగులు చనిపోయిన సంఘటనలు ఉన్నట్లు ఆయన గుర్తు చేశారు. అలాగే మెడికల్ షాపుల యాజమాన్యాలు కలిసి మాఫియా ఏర్పడి ప్రజల నుంచి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు.ప్రథమ చికిత్స పేరుతో ఆర్ఎంపీ, మెడికల్ షాపుల వద్దకు వెళ్తే కార్పొరేట్ ఆస్పత్రులతో కుమ్మక్కై చిన్న జబ్బును కూడా పెద్దదిగా భయపెడుతూ రోగులను భయభ్రాంతులకు గురిచేస్తూ డబ్బులు దండుకుంటున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే బెల్ట్ షాపుల మీద ఏ విధమైనటువంటి చర్యలు తీసుకున్నారో, అదేరీతిన మెడికల్ మాఫియా మీద కూడా ఉక్కుపాదం మోపాలని విజ్ఞప్తి చేశారు. ఇకనైనా స్పందించకపోతే రానున్న రోజుల్లో డీవైఎఫ్ఐ ఉద్యమాలు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డుపల్లి నరేశ్, యాసరాని వంశీకృష్ణ, ఉపాధ్యక్షుడు కట్ట వెంకన్న, మండల కమిటీ సభ్యుడు మలిగె శివ పాల్గొన్నారు.

